సుపరిపాలన వైఎస్ జగన్‌తోనే సాధ్యం

- బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీకి విశేష స్పందన
- కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత

రామసముద్రం: రాష్ట్రంలో సుపరిపాలన వైఎస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని మదనపల్లె వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ నిసార్ అహమద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పురాండ్లపల్లి, ఎం. గొల్లపల్లి, మినికి గ్రామాల్లో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ప్రజలను నమ్మించేందుకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ మోసాగించారన్నారు. జగన్మోహన్ రెడ్డి పెట్టిన పథకాలను పేర్లు మార్చి సూపర్ సిక్స్ అంటూ పలికిన కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం గాలికొదిలేశారన్నారు. జగనన్న ప్రతి ఇంటికి అర్హతను బట్టి పెన్షన్లు మంజూరు చేయగా..కూటమి ప్రభుత్వంలో లక్షల పెన్షన్లను అనర్హత వేటు కింద తొలగించిందన్నారు. ప్రజలు జగనన్న ప్రభుత్వాన్నే మళ్లీ కావాలని కోరుతున్నారని తెలిపారు. జగనన్న ప్రతి ఏటా ప్రతి కుటుంబానికి రూ.లక్షల్లో ఆర్థిక సహాయం అందజేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పైన అవుతున్న ఆర్థికంగా ప్రజలకు ఏమాత్రము సాయం అందించలేదన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో ప్రజలు వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా నిలిచి వెంట వస్తున్నారన్నారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత అధికంగా కనిపిస్తుందన్నారు. ఇప్పటివరకు ఒక కొత్త పెన్షన్, పేదలకు ఒక ఇల్లు కాని మంజూరు చేయలేదన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కేశవరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి గెవన్న, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ఎంపీపీ కుసుమకుమారి, మహిళ నాయకురాలు రేవతి, మండల బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డివీరేగౌడు, మండల యువత అధ్యక్షులు బాలాజీ, మండల ఉపాధ్యక్షుడు కృష్ణప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివ, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్దార్, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచులు రెడ్డప్ప నాయుడు, ఉదయ్ శంకర్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు

తంబళ్లపల్లె: జగనన్న పాలనలోనే నిరుపేదలకు వివక్షత లేకుండా సంక్షేమ పథకాలు అందాయని మహిళలు అన్నారు. శుక్రవారం రేణుమాకులపల్లె, ఎద్దులవారిపల్లె, ఎర్రసానిపల్లె పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ రీకాల్–చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్తూ క్యూఆర్ కోడ్ కరపత్రాలు పంచుతూ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. వ్యవసాయ పొలాల్లో ఉన్న మహిళ రైతుల వద్ద సైతం వెళ్లి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు మహమ్మద్‌అలీ, రెడ్డినారాయణ, సుగుణమ్మ, జ్యోతి,మౌలాలీ, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, నాయకులు కెఆర్ మల్లిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి,రెడ్డప్పరెడ్డి, సాంబశివారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చెరుకు అమరనాథరెడ్డి, నర సింహారెడ్డి, రంగారెడ్డి, వైఎస్ ఎంపిపి కరీమ్, కోటిరెడ్డి,కిషోర్‌రెడ్డి, రామమూర్తి, పద్మనాభరెడ్డి, చంద్రశేఖర్, బద్రి, మల్లికార్జున, శేఖర్‌రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మోసం చేయడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య

పెద్దమండ్యం: ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యలాంటిదని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. మండలంలోని వెలిగల్లు, బండమీదపల్లె, శిద్దవరం, శివపురం గ్రామాలలో శుక్రవారం బాబుష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో చంద్రబాబు హామీలు ఇచ్చి ఏ విధంగా మోసం చేస్తున్నాడో వివరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారని అన్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుర్రం రమేష్, సర్పంచ్‌లు సీ సరస్వతి, మొలక బయ్యారెడ్డి, కడప విజయకుమారి, ఎన్ గంగులమ్మ, సోదనపల్లె బాషా, కంటి విశ్వనాథరెడ్డి, జింకా విశ్వనాథ, ఎంపీటీసీ మంచూరి జయరాం, నాయకులు కోసూరి రామక్రిష్ణ, రామిరెడ్డి, కేశవ, మండల కన్వీనర్ కన్నప్ప పెద్దిరెడ్డెప్పరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మొఘల్ చాంద్‌బాషా, నరసింహులు, గుర్రం కిషోర్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదు

బి.కొత్తకోట: ఎన్నికల్లో హామీలిచ్చి మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదని గ్రామస్తులు పేర్కొన్నారు. జగన్ పాలనలో చెప్పిన హామీలన్నింటిని అమలు చేసి పేదల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారని, కూటమి పాలనలో చంద్రబాబు హామీల మోసానికి పాల్పడ్డారని పేర్కొంటూ మండలంలోని బయ్యప్పగారిపల్లె, శీలంవారిపల్లె పంచాయతీల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిర్వహించిన బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. పల్లెల్లో ప్రతిఇంటికి వెళ్లి ప్రభుత్వ ఎన్నికల మోసాలను ఎండగట్టగా గ్రామస్తులు తాము మోసపోయామని వాపోయారు. ఇచ్చిన హామీలను విస్మరించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచు భీమిగాని నాగిరెడ్డి, జెడ్పీటీసీ రామచంద్ర మాట్లాడుతూ హామీలు ఇచ్చి మోసం చేయడంలో చంద్రబాబును మించిన నాయకుడు మరొకరు లేరన్నారు. హామీల అమలు, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడమంటే ఎలాగో జగన్‌ను చూసి నేర్చుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక వంచించడం బాబు నైజమన్నారు. ఆడిన మాటను నిలుపుకున్న చరిత్ర ఆయనకు ఎన్నడూ లేదన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి శీలంవారిపల్లె, బయ్యప్పగారిపల్లె పంచాయతీల్లో చేసిన అభివృద్ధి మరచిపోలేనిదన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సాంబశివ, వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, ఎంపీటీసీలు రమాదేవి, విమలమ్మ, బి.రంగారెడ్డి, రెడ్డిహరి, కోఆప్షన్ నాసిర్, చిదంబరరెడ్డి, శివకవి గోపాలు, పి.కృష్ణారెడ్డి, బి.కృష్ణారెడ్డి, డి.హరి, సి.నాగరాజు, డి.వెంకటరమణ, రామసుబ్బారెడ్డి, దేవేంద్రరెడ్డి, రమణారెడ్డి, జయరామిరెడ్డి, నారాయణస్వామి, బయ్యారెడ్డి, అమరనాథరెడ్డి, ఆర్.సుధాకర్, పి.రఘునాథ్‌రెడ్డి, మల్లికార్జున,అమరస్వామి, డి.మల్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మి మోసపోయాం

పెద్దతిప్పసముద్రం: ఎన్నికల సమయంలో చంద్రబాబు మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సంపతికోట, మల్లెల పంచాయతీల్లో పర్యటించారు. కూటమి పాలన తీరుపై ఆరా తీశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా, సంక్షేమ పథకాలు అందుతున్నాయా, చంద్రబాబు పాలన ఎలా ఉందని అని ఆరా తీయగా జగనన్న ప్రభుత్వంలోనే రైతాంగ ప్రజలంతా సంతోషంగా ఉండేవాళ్ళమని, బుద్ధి తక్కువై చంద్రబాబుకు ఓట్లు వేసి తప్పు చేసామని ముక్తకంఠంతో అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ ఉంగరాల శివన్న, వైస్ ఎంపీపీ పట్టెరిక శోభా శంకర్, ఎంపీటీసీ చెన్నకేశవరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్, నాయకులు కల్లేగారి మంజు, భాస్కర్‌నాయుడు, ఓబులేసు, ఉప సర్పంచ్ మధూకర్‌రెడ్డి, చౌడప్ప, కాసగమాకులపల్లి శ్రీనివాసులు, రాజా, షమీం, ఆనంద్ రెడ్డి, రామిరెడ్డి, షేర్వా తదితరులు పాల్గొన్నారు.



రామసముద్రం : పురాండ్లపల్లిలో చంద్రబాబు మోసాలను వివరిస్తున్న నిసార్ అహ్మద్, బి.కొత్తకోట: బాబు ష్యూరిటి-మోసం గ్యారంటి కార్యక్రమం


తంబళ్లపల్లె: ప్రజాభిప్రాయం సేకరిస్తున్న నాయకులు


పెద్దమండ్యం: చంద్రబాబు మోసాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు


పెద్దతిప్పసముద్రం: బాబు మోసాలను తెలియజేస్తున్న నాయకులు

క్లుప్తంగా

నేడు ఎంపీ అక్రమ అరెస్టుపై నిరసన

కలికిరి(వాల్మీకిపురం): రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా, ఆయన త్వరగా జైలు నుంచి విడుదలవ్వాలని శనివారం నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ఆయాలు, మసీదులు, చర్చిలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూజలు, ప్రార్థనలు నిర్వహించి నిరసన తెలియజేయాలని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూజలు, ప్రార్థనలు చేయాలని పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లు

కలికిరి: కలికిరి పాలిటెక్నిక్ కళాశాలలో కౌన్సెలింగ్ అనంతరం మిగులు సీట్ల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ డా. ఎస్.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులై పాలిటెక్నిక్ కళాశాలలో చేరదలచిన విద్యార్థులు ఈ నెల 4న సోమవారం సాయంత్రం 5 గంటలలోపు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు పరిశీలన అనంతరం 5న ఉదయం 10 గంటలకు కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరవ్వాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులను అడ్మిషన్ లభిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు 9505504200, 9000498523 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

స్మార్ట్ మీటర్లపై 5న ధర్నా

మదనపల్లె: విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఈనెల 5న ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. సెకి ఒప్పందం, అదనపు చార్జీల విధింపు, ఆదానికి భూముల అప్పగింత తదితర ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు.

సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

కేవీపల్లె : ఈ నెల 10,11,12వ తేదీలలో మదనపల్లెలో నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అన్నమయ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల నాయకులు ఊటుపల్లె శ్రీనివాసులు కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని గర్నిమిట్టలో ఆటో యూనియన్ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

బహుజనుల అభివృద్ధి కోసం కలిసిరండి

కలకడ : బహుజన ప్రజాప్రతినిధులు అందరూ అభివృద్ధి కోసం కలిసి రావాలని జిల్లా రిజర్వేషన్ల పరిమితి సమితి అధ్యక్షులు చెల్లా రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలకడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడిన తరగతువారికి ఇచ్చే రిజర్వేషన్లు జానాభా ప్రాతిపదికన ప్రకటించాలని అప్పుడే బహుజనుల అభివృద్ధి సాధ్యమన్నారు. 3వ తేదీన లలిత కళా పరిషత్-అనంతపురం లో బహుజన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం జరుగుతుందన్నారు. మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలవారు హాజరై వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపు నిచ్చారు.

కోర్టులో గంగమ్మకు పూజలు

మదనపల్లె సిటీ: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని స్థానిక కోర్టు ఆవరణంలో వెలసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. ఆలయం ఎదుట మహిళలు నిమ్మకాయలతో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి చీర,రవికె, గాజులు, పసుపు,కుంకుమ్మలను సారెగా అందజేశారు. స్థానిక దేవళంవీధిలోని సోమేశ్వరస్వామి ఆలయంలో శ్రీలలితత్రిపురసుందరిదేవి అమ్మవారికి అర్చకులు ఫణికుమార్‌శర్మ పూజలు చేశారు.

ప్రశాంతంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు


రవిప్రకాష్, వెంకటేశ్వరప్రసాద్

కలికిరి(వాల్మీకిపురం): వాల్మీకిపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శుక్రవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. కోర్టు పరిధిలో వున్న 30 మంది న్యాయవాదులకు గాను 29 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మోడెం రవిప్రకాష్ ప్రత్యర్థి పాల్‌రెడ్డిపై 5 ఓట్ల మెజారిటీతోనూ, జనరల్ సెక్రెట్రీగా ఆర్.వెంకటేశ్వరప్రసాద్ తన ప్రత్యర్థి మూర్తయ్యపై ఒక్క ఓటు మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో విజయం సాధించిన మోడెం రవిప్రకాష్ మాట్లాడుతూ గతంలో ఏజీపీగా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగానూ, జనరల్ సెక్రటరీగా పని చేసిన అనుభవంతో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. న్యాయవాదులు ద్వారకనాథరెడ్డి, ఆనందకుమార్, చంద్రశేఖర్, పీజీ విభాకర్‌రెడ్డి, లక్ష్మీనరసింహయ్య, రమణ, విశ్వనాథ తదితరులు నూతన అధ్యక్షులు, జనరల్ సెక్రెట్రీలకు అభినందనలు తెలిపారు.

9న మదనపల్లెలో నిరసనలకు అనుమతి లేదు

– డీఎస్పీ మహేంద్ర


మాట్లాడుతున్న డీఎస్పీ మహేంద్ర

మదనపల్లె రూరల్ : భారతీయ అంబేడ్కర్ సేన(బాస్) వ్యవస్థాపక అధ్యక్షులు పీటీఎం.శివప్రసాద్, బహుజనసేన శ్రీచందులు..సామాజిక మాధ్యమాలు, మీడియా సమావేశాల్లో ఈనెల ఆగస్టు 9న ధమ్మ నిరసన పేరుతో చలో మదనపల్లె కార్యక్రమానికి పిలుపునిస్తున్నారని, దీనికి సంబంధించి పోలీస్‌శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదని డీఎస్పీ మహేంద్ర తెలిపారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జూలై2న అంకిశెట్టిపల్లె రెవెన్యూ గ్రామసర్వేనెంబర్.15లోని నల్లగుట్టలోని బుద్ధవిగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారన్నారు. దీనిపై కేసు నమోదుచేసి విచారణ ప్రారంభించామన్నారు. అయితే ఈ కేసులో బాస్ నాయకులు దర్యాప్తు అధికారికి సహకరించకపోగా, తాము చెప్పిన విధంగా కేసు నమోదు చేయలేదని, వీఆర్వో నుంచి ఫిర్యాదు తీసుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రజాజీవనానికి, శాంతిభద్రతలకు భంగం కలిగేలా, పోలీసువిధులకు ఆటంకం కలిగించేలా నిరసనలు చేపట్టడంతో పోలీసుశాఖ నుంచి నోటీసులు జారీచేశామన్నారు. అయితే వారు నోటీసులు తీసుకోకపోగా, సామాజిక మాధ్యమాల్లో వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారన్నారు. పోలీసు వ్యవస్థ బుద్ధవిగ్రహం కేసును దర్యాప్తు పూర్తిచేసినప్పటికీ, దానికి పెడర్థాలను తీస్తూ...వివిధ కులాలను, మతాలను రెచ్చగొడుతూ నిజనిర్ధారణమైన కేసును కావాలనే కేసు వివరాలపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారన్నారు. 9న చలో మదనపల్లె కార్యక్రమానికి అనుమతులు నిరాకరించినట్లు తెలిపారు. పోలీస్ నిబంధనలు ఉల్లంఘించి పట్టణంలో ప్రజాజీవనానికి, శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐలు రామచంద్ర, కళా వెంకటరమణలు పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో అక్రమంగా ప్లాట్ల కేటాయింపు

మదనపల్లె రూరల్ : మొలకలదిన్నె ఆటోనగర్ ప్లాట్ల కేటాయింపులో ఏపీఐఐసీ అధికారులు అవినీతికి పాల్పడి, అనర్హులకు కేటాయించి, అర్హులకు అన్యాయం చేశారని సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌కు బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ ఫిర్యాదు చేశారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏపీఐఐసీ అధికారుల అవినీతిపై బీవైఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పునీత్ మీడియాతో మాట్లాడుతూ...మొలకలదిన్నె ఇండస్ట్రియల్ ప్లాట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఐఐసీ అధికారులు ఆన్‌లైన్‌లో జారీచేసిన నోటిఫికేషన్‌కు స్పందించి వందల మంది దరఖాస్తుదారులు రూ.2లక్షల 60వేలు చలానా చెల్లించి దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఒక ప్లాట్‌కు ఒకరికంటే ఎక్కువ మంది దరఖాస్తుదారులు ఉంటే వేలం నిర్వహించి, ఎవరు ఎక్కువ పాడుకుంటే వారికి ప్లాట్ కేటాయించాల్సి ఉంటుందన్నారు. అయితే ఏపీఐఐసీ అధికారులు, నిబంధనల ప్రకారం వేలం నిర్వహించకుండా, ఎవరైతే వారికి డబ్బులు ఇచ్చారో వారికి ఇష్టారాజ్యంగా ప్లాట్లు కేటాయించారన్నారు. నోటిఫికేషన్‌లో ఎస్సీ కేటగిరీ కింద కేటాయించిన ప్లాట్లను జనరల్ కేటగిరీలోకి మార్చేసి పెద్దమొత్తంలో అవినీతికి పాల్పడ్డారన్నారు. కార్యక్రమంలో బీవైఎస్ నాయకులు హరికృష్ణ, జిలాని బాషా, నవీన్, శశికుమార్, నిజాం, వినయ్, శ్రీనివాసులు, ద్వారక, జగదీష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

బుద్ధ విగ్రహ ధ్వంసంపై సిట్ దర్యాప్తు కోరడం నేరమా ?


మాట్లాడుతున్న వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు

మదనపల్లె రూరల్ : అంకిశెట్టిపల్లె పంచాయతీ బుద్ధునికొండపై బుద్ధ విగ్రహం ధ్వంసం చేసిన ఘటనపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం నేరమా అని ప్రజాసంఘాల నేతలు ప్రశ్నించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వారు మాట్లాడుతూ....ఇద్దరు ముస్లిం మైనర్ పిల్లల ఆటలో బుద్ధుడి విగ్రహం తల విరిగిపోయిందని, వారిలో ఒకరికి మతిస్థిమితం లేదని జిల్లా ఎస్పీ మీడియా సమావేశంలో చెప్పారని, అది నమ్మే విధంగా లేకపోవడంతో తాము సిట్ దర్యాప్తును కోరుతున్నామన్నారు. ఈనెల 9న తలపెట్టిన దమ్మర్యాలీకి అనుమతి ఇచ్చేది లేదని పోలీసులు బహిరంగ ప్రకటనలు చేస్తుంటే అనుమానం కలుగుతోందని చెప్పారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముత్యాలమోహన్, బాస్ రాష్ట్ర కార్యదర్శి టీఎ.పీర్‌బాషా, కోనేటి దివాకర్, నరసింహులు, సుదర్శన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వెలుగు పాఠశాలకు ఫిజియోథెరపీ పరికరాలు

మదనపల్లె సిటీ: స్థానిక అమ్మచెరువుమిట్టవద్దనున్న వెలుగు ప్రత్యేక పాఠశాలకు శుక్రవారం బ్యాంక్ ఆఫ్ బరోడా వారు ఫిజియోథెరఫీ పరికరాలను ఉచితంగా అందజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా స్థాపన దినోత్సవం పురస్కరించుకుని వెలుగు పాఠశాలకు బ్యాంకు సిబ్బంది సందర్శించారు. దివ్యాంగులను పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు మేనేజర్ షరీఫ్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగపడే ఫిజియోథెరఫీ పరికరాలను అందజేశామన్నారు. కార్యక్రమంలో వెలుగు కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ పరేడ్‌కు ఎస్‌జీ కళాశాల విద్యార్థులు

పీలేరు : ఆగస్టు 15న విజయవాడలో జరిగే స్వతంత్ర దినోత్సవ పరేడ్‌కు స్థానిక సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఐదుగురు ఎన్‌సీసీ క్యాడెట్లు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారిలో రాయల్ మనోజ్‌కుమార్, శశికుమార్‌రెడ్డి, కళ్ల చందు, కుశాల్‌కుమార్, రాజేంద్ర ఉన్నట్లు తెలిపారు. ఎంపికైన ఎన్‌సీసీ క్యాడెట్లను ఆయన అభినందించారు.

మూగజీవాలకు వైద్యసేవలు

తంబళ్లపల్లె: మండలంలోని మూగజీవాలకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించాలని పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ శ్రీనివాసులునాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో పెద్దమండ్యం, తంబళ్లపల్లె పశువైద్యాధికారులు ,సిబ్బందితో సమీక్షా సమావేశం జరిగింది. గ్రామాల్లో పర్యటించి మూగజీవాల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా క్షేత్రస్థాయిలో పాడిరైతులు,జీవాల కాపరులకు చేరాల్సిన లబ్ధి సక్రమంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఏడీ డాక్టర్ సుమిత్ర, మండల పశువైద్యాధికారి డాక్టర్ విక్రమ్‌రెడ్డి,మొబైల్ వెటర్నటీ క్లినిక్ డాక్టర్ ఇందు, ఉస్మాన్, చరిత, సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో పంటల ధ్వంసం

రామసముద్రం: మండలంలోని మూగ వాడి పంచాయతీ ఎం. గొల్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సానుభూతిపరుడు రైతు హరికృష్ణ సాగు చేసిన టమాటా, బంతి తోటను రాజకీయకక్షలతో గురువారం రాత్రి కొంతమంది ధ్వంసం చేశారు. ఉదయం పొలం వద్దకు వెళ్ళిన రైతు తొలగించిన మొక్కలను చూసి బోరున విలపించాడు. అసలే సాగు చేసి పంటలకు ధరలు లేక ఆర్థికంగా ఎంతో నష్టపోయామని వాపోయాడు. విషయం తెలుసుకున్న మదనపల్లి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్చార్జ్ నిసార్ అహమ్మద్ శుక్రవారం నాయకులతో కలిసి వెళ్లి ధ్వంసం అయిన పంటను పరిశీలించారు. కూటమి ప్రభుత్వంలో రాజకీయ కారణంగా ఎంతో కష్టపడి సాగు చేసిన రైతుల పంటలను ఇలా ధ్వంసం చేసి నష్టపరచడం సమంజసం కాదన్నారు. రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప పంట పొలాలపై ప్రతాపం చూపించడం సరికాదన్నారు. దీనిపై రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల కన్వీనర్ కేశవరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

పీలేరురూరల్ : సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ యుగంధర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో కోటపల్లె జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, రోడ్డు భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

జగన్ అడుగేస్తే కూటమిలో వణుకే


వనమరెడ్డిగారిపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

- కూటమి ప్రభుత్వంపై మండిపడుతున్న ప్రజలు
- మళ్లీ జగనన్న ప్రభుత్వం గ్యారెంటీ అంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కురబలకోట: వైఎస్ జగన్ ప్రజల్లోకి వస్తే జన సంద్రంగా వస్తున్న జనాదరణ చూసి కూటమి ప్రభుత్వానికి వణుకే కాదు ముచ్చెమటలు పడుతున్నాయని జెడ్పీటీసీ బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి, ఎంజీ. భూదేవి, క్రాస్ నారాయణ రెడ్డి, కోళ్ల వాసుదేవరెడ్డి, సోమిరెడ్డి, పి. శ్రీనివాసులు, ఆర్సీ ఈశ్వర్‌రెడ్డి, ఎం. అంజాద్ ఖాన్, కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి, డి. రెడ్డికుమారి, నక్కా రమాదేవి, క్రాస్ స్వాతి అన్నారు. బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమం మండలంలోని కడప క్రాస్, మట్లివారిపల్లె, వనమరెడ్డిగారిపల్లె గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా నిర్వహించారు. వారు మాట్లాడుతూ జగన్ పాలనలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో ఈ గ్రామాల్లో ఎనలేని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. ఏ ఊరు వెళ్లినా జగన్ పాలనే బాగుండేదని చెబుతున్నారన్నారు. మళ్లీ జగన్‌నే గెలిపిస్తామని ధీమాగా చెబుతున్నారన్నారు. జనమంతా మళ్లీ జగన్ వైపు చూస్తున్నారన్నారు. జగన్‌లా జనాదరణ దేశంలో మరే నాయకుడికి కన్పించడం లేదన్నారు. ఎక్కడికక్కడ పోలీసు ఆంక్షలు ఉన్నా లెక్క చేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా జగన్ పర్యటనలకు రావడమే కాకుండా భావోద్వేగంతో స్వాగతం పలుకుతుండడం మరీ విశేషంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 13 నెలలకుపైగా కావస్తున్నా ఇంత వరకు ఒక్క కొత్త ఫించన్ ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటున్న భర్తను కోల్పోయిన ఎందరో వితంతువులు పింఛన్ కోసం ఎదురు చూస్తున్నా కూటమి ప్రభుత్వానికి కనీస కనికరం కన్పించడం లేదన్నారు. వాళ్ల ఉసురు తగలకపోదన్నారు. చంద్రబాబు మోసాలను ప్రతి ఒక్కరూ గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పిచ్చలవాండ్లపల్లె గోపాలకృష్ణారెడ్డి, రమేష్‌రెడ్డి, లక్కసముద్రం శ్రీనివాసులు రెడ్డి, తెట్టు మోహన్, కురబలకోట రాజశేఖర్, దాదంవారిపల్లె సుధీర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామక్రిష్ణ, ఆనంద రెడ్డి, మద్దిరెడ్డి, పాపిరెడ్డి, బోయపల్లి బాలకృష్ణతో పాటు యువ నాయకులు శెట్టి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత హస్త కళలను ఆదరించాలి


క్రాఫ్ట్ బజార్ చేనేత హస్త కళా ప్రదర్శన

మదనపల్లె రూరల్ : భారతీయ సంస్కృతికి పట్టుకొమ్మలైన చేనేత, హస్తకళలను ఆదరించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని క్రాఫ్ట్ బజార్ నిర్వాహకులు ధనరాజ్, కిషోర్ అన్నారు. పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లో జూన్ 25న ప్రారంభమైన క్రాఫ్ట్ బజార్ చేనేత హస్త కళా ప్రదర్శన ప్రజలందరి ఆదరాభిమానాలు పొందడం సంతోషంగా ఉందన్నారు. ప్రదర్శనశాలలో మహిళలను ఆకట్టుకునేలా చేనేత చీరలతో పాటు కలంకారీ చీరలు, డ్రస్సులు వేలాది రకాల వెరైటీలు ఉన్నాయన్నారు. చేనేత హస్త కళాప్రదర్శనను ఈనెల 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, ఉదయం 10.30 నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు. పట్టణ ప్రజలు చేనేత, హస్త కళా ప్రదర్శనను సద్వినియోగం చేసుకుని కళాకారులను వారి ఉత్పత్తులను ఆదరించాలన్నారు.

కానిస్టేబుళ్లుగా ఎంపికైన ముగ్గురు హోంగార్డులు

మదనపల్లె రూరల్ : మదనపల్లె పోలీస్ సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న ముగ్గురు హోంగార్డులు సివిల్ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు. శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఎంపిక ఫలితాల్లో హోంగార్డులు గంగాధర్, విజయకుమార్ నాయక్, ఖాజాపీర్‌లు అర్హత సాధించారు. వీరిని డీఎస్పీ మహేంద్ర, సీఐలు అభినందించారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఈశ్వర్‌రెడ్డి



కురబలకోట: వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి (స్టేట్ పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ)గా కురబలకోట మండలానికి చెందిన ఆర్సీ ఈశ్వర్ రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ ఆవిర్భావం నుంచి ఇతను అంకిత భావంతో పనిచేస్తున్నారు. తంబళ్లపల్లె నియోజక వర్గంలో జగన్ యువసేన మొదట ప్రారంభించింది ఇతనే. ప్రస్తుతం కురబలకోట మండల జేసీఎస్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. తొలి నుంచి పార్టీకి నమ్మకమైన సేవలు అందించారు. మంచి వక్త కూడా గుర్తింపు పొందారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాదరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు.

వాహనాల తనిఖీ

మదనపల్లె రూరల్ : పట్టణంలోని ప్రధాన రహదారులపై శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. అనిబిసెంట్ సర్కిల్, శ్రీకృష్ణదేవరాయసర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, టౌన్‌బ్యాంక్ సర్కిల్, చిత్తూరుబస్టాండ్ సర్కిల్స్‌లో పోలీసులు బృందాలుగా ఏర్పడి అన్ని రకాల వాహనాలను తనిఖీ చేశారు. వాహన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు పరిశీలించి, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వాహనాలకు జరిమానాలు విధించారు. అసాంఘిక కార్యక్రమాల నివారణలో భాగంగా వాహనాల తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మోహన్‌కుమార్, టూటౌన్ సీఐ రామచంద్ర, ఎస్ఐలు హరిహరప్రసాద్, తిప్పేస్వామి, అన్సర్‌బాషా, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి రక్షణ కవచం

కురబలకోట: మాతృత్వం వరమని, తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి రక్షణ కవచమని ఎంపీడీఓ గంగయ్య అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని కురబలకోట అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానమన్నారు. బిడ్డకు మొదటి వ్యాక్సిన్ లాంటివే కాకుండా వందల మందుల ఖరీదైన ఔషదాలకు సమానమన్నారు.